




# కరపత్రం

SINCE 2014

సోమవారం జూన్ 9 2025 | సంపుటి :0 | సంచిక :234 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4






## నా స్కూల్ భాజపాలో, కాలేజీ తెదేపాలో.. ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద..

## - సీఎం రేవంత్‌రెడ్డి

» దత్తాత్రేయ అజాత శత్రువు, అందరిలో గౌరవం
» గౌలిగూడ నుంచి గవర్నర్ వరకు ప్రయాణం
» అలయ్ బలయ్ - తెలంగాణకు స్ఫూర్తి
» వాజ్‌పేయీ స్థాయిలో రాష్ట్ర గౌరవం
» వేదికపై మంత్రులు... "ఇక్కడే కేబినెట్ పెట్టవచ్చు" - రేవంత్ చమత్కారం

హైదరాబాద్:

పదవి ఉన్నా లేకున్నా బండారు దత్తాత్రేయపై ఉన్న గౌరవం ఏ మాత్రం తగ్గదని, పార్టీలకు అతీతంగా అందరూ ఆయన్ను గౌరవిస్తారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శిల్పకళావేదికలో జరిగిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ 'ప్రజలకథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదొడుకులు చూసినా దత్తాత్రేయ ఎప్పుడూ వెనకడుగు వేయలేదన్నారు."గౌలిగూడ గల్లి నుంచి హరియాణా గవర్నర్ వరకు ఎదిగారు. సాధారణ ప్రజలతో ఆయనకు మంచి అనుబంధం ఉంది. పేదలు చేసుకునే చిన్న చిన్న వేడుకల్లో ఆయన భాగం అయ్యేవారు. దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి కుటుంబాలతో నాకు చాలా సన్నిహిత సంబంధాలున్నాయి. నా స్కూల్ చదువు భాజపాలో, కాలేజీ చదువు తెదేపాలో.. ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద చేస్తున్నా అని ఇటీవల ప్రధానికి చెప్పాను. నాకు ఉన్న సన్నిహిత సంబంధాలను ఎప్పుడు దాచుకోను. మంత్రివర్గ విస్తరణ ఉన్నా.. ఆ కార్యక్రమం అవ్వగానే దత్తాత్రేయ కోసం ఇక్కడికి వచ్చాను. ఆయన అజాత శత్రువు" "జాతీయ రాజకీయాల్లో వాజ్‌పేయీకి ఉన్న గౌరవం.. రాష్ట్రస్థాయిలో దత్తాత్రేయకు ఉంది. ఆయన నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి. ఆయన శైలి, విధానాల నుంచి కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారు నేర్చుకోవాలి. జంటనగరాల్లో కష్టం వస్తే ప్రజలకు గుర్తుకు వచ్చే నాయకులు పీజేఆర్, దత్తాత్రేయ. తిరుపతి దర్శనాలు, రైల్వే రిజర్వేషన్ కోసం మాకు సిఫార్సు లేఖలు ఇచ్చేవారు. మా నిర్ణయాల్లో వారి స్ఫూర్తి ఉంటుంది"అని అన్నారు.

**మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చు**

పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పలు రాష్ట్రాల గవర్నర్లు, తెలంగాణ మంత్రులు పాల్గొన్నారు. దీంతో కార్యక్రమానికి హాజరైన అతిథులను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి ఛలోక్తి విసిరారు. ఈ వేదిక గవర్నర్‌ల పరేడ్‌లా ఉందన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న మంత్రివర్గం మొత్తం ఈ వేదికపైనే ఉందని, తాను మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చని సరదాగా వ్యాఖ్యానించారు.



## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూత

హైదరాబాద్: భారాసకు చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (62) కన్నుమూశారు. ఈనెల 5న (గురువారం) ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 5.45 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు వైద్యులు వెల్లడించారు.ఈనెల 5న ఇంట్లో ఉండగా ఆయనకు గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు ఏఐజీకి తరలించారు. కార్డియాక్ అరెస్టుకు గురైనట్లు వైద్యులు తెలిపారు. సీపీఆర్ చేయడంతో తిరిగి గుండె కొట్టుకోవడం, నాడి, బీపీ సాధారణ స్థితికి రావడంతో... ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స కొనసాగించారు. కొన్నాళ్లుగా ఆయన కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. మూడు నెలల క్రితం కూడా ఏఐజీలో చేరారు. అప్పట్లో డయాలసిస్ చేయించుకున్నట్లు సమాచారం. తాజాగా గుండెపోటు రావడంతో చికిత్స పొందుతూ మృతిచెందారు.

**మూడు సార్లు ఎమ్మెల్యేగా..**

తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ స్ఫూర్తితో మాగంటి గోపీనాథ్ 1982లో తెదేపాలో చేరారు. 1985లో హైదరాబాద్ నగర తెలుగు యువత అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఎన్టీఆర్ స్వయంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. 2014లో తొలిసారి తెదేపా నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2018లో తెరాస (ప్రస్తుతం భారాస)లో చేరారు. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లోనూ విజయం సాధించారు. అనంతరం 2023లో జరిగిన ఎన్నికల్లోనూ గెలిచారు. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఆయన గెలుపొందారు. 2022లో భారాస హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగానూ మాగంటి గోపీనాథ్ పనిచేశారు.



## 'నేను కమిషన్ దగ్గరకు దోషిగా వెళ్లలేదు.. సాక్షిగా వెళ్లాను'

హైదరాబాద్:

తానే కాళేశ్వరం కమిషన్ ముందుకు దోషిగా వెళ్లలేదని, సాక్షిగా మాత్రమే వెళ్లానని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఆ సమయంలో తాను ఆర్థిక మంత్రిగా ఉండటంతో తప్పకుండా విచారణకు హాజరుకావాలని పిలిస్తే కమిషన్ ముందుకు సాక్షిగా వెళ్లానన్నారు. బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈటల. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

2లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసు.. హైదరాబాద్‌కు చేరుకున్న ప్రభాకర్‌రావు

హైదరాబాద్:

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1గా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు అమెరికా నుంచి ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. సోమవారం సిట్ ఎదుట విచారణకు హాజరయ్యే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గత ఏడాది మార్చి 10న ఆయనపై కేసు నమోదైంది. మరుసటి రోజే ప్రభాకర్‌రావు మూడు నెలల కాల పరిమితి వీసాపై అమెరికా వెళ్లి తిరిగి రాలేదు. తాజాగా అమెరికా నుంచి భారత్ వచ్చేందుకు అవసరమైన ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్(ఈసీ-అత్యవసర పత్రం) జారీ అయింది. దీంతో ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు.



## తెలంగాణ క్యాబినెట్ విస్తరణ.. నూతన మంత్రుల ప్రమాణస్వీకారం




హైదరాబాద్:

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ జరిగింది. రాజ్‌భవన్‌లో నూతన మంత్రులుగా జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు పాల్గొన్నారు.మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని నూతన మంత్రులను ఎంపిక చేసింది. దీనిలో భాగంగానే ఎస్సీల నుంచి వివేక్ (మాల), అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (మాదిగ), బీసీల నుంచి వి.శ్రీహరి ముదిరాజ్‌కు అవకాశం కల్పించారు.

మిగతాద్ది 2 లో

## ఇదో దిక్కుమాలిన ఛాలెంజ్.. బైకర్‌పై సజ్జనార్ సీరియస్






హైదరాబాద్:

సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు కొందరు యువకులు చేస్తున్న పనులపై తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పిచ్చి పనులు చేస్తూ సమాజానికి ఏం నేర్పిస్తున్నారని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఓ వీడియోను షేర్ చేశారు.ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్విట్టర్ వేదికగా.."ఓపెన్ ఛాలెంజ్' అంట!? ఫేమస్ అయ్యేందుకు ఇవేం పిచ్చి పనులు. సోషల్ మీడియా వైరల్ వెర్రి పట్టి ఎలాంటి కంటెంట్ చేస్తున్నారో ఆలోచించకుండా దిక్కుమాలిన వీడియోలు చేస్తున్నారు.

2లో..

## రామోజీరావు క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ స్ఫూర్తిదాయకం: బండి సంజయ్



సిరిసిల్ల:

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్, పద్మవిభూషణ్ రామోజీరావులోని క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. చంద్రయాన్ సందర్భంగా వారితో మాట్లాడిన క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు. రామోజీరావు వర్ధంతి సందర్భంగా సిరిసిల్లలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రామోజీరావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

2లో..

## నాంపల్లిలో చేప ప్రసాదం పంపిణీ.. పోటెత్తిన జనం



హైదరాబాద్:

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ మొదలైంది. మంత్రి పొన్నం ప్రభాకర్, మధుయాష్కి, అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ప్రారంభించారు. చేప ప్రసాదం పంపిణీకి పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. 42 క్యూ లైన్ కౌంటర్లలో చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నారు.

2లో..

# తెలంగాణ క్యాబినెట్ విస్తరణ.. నూతన మంత్రుల ప్రమాణస్వీకారం

మొదటిపేజీ తరువాయి

**గడ్డం వెంకటస్వామి వారసుడిగా..**

గడ్డం వివేక్ చెన్నూరు నుంచి కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన ప్రముఖ కాంగ్రెస్ నేత జి.వెంకటస్వామి వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2009లో కాంగ్రెస్ తరఫున పెద్దపల్లి ఎంపీగా గెలిచారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2013లో తెరాస(ప్రస్తుతం భారాస)లో చేరారు. 2014 ఎన్నికల సమయంలో తెరాస నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. పెద్దపల్లి స్థానంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2016లో మళ్లీ వివేక్ తెరాసలో చేరారు. ఎంపీ టికెట్ దక్కకపోవడంతో 2019లో ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2019 ఎన్నికల తర్వాత భాజపాలో చేరారు. 2023లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరిన వివేక్.. చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచారు. 2024లో కాంగ్రెస్ తరఫున పెద్దపల్లి ఎంపీగా వివేక్ కుమారుడు వంశీ గెలిచారు.

**ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి**

అడ్లూరి లక్ష్మణ్‌ను ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి వరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ధర్మపురి నియోజకవర్గం నుంచి గెలిచారు. భారాస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 2,229 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1968లో ఆయన కరీంనగర్ జిల్లాలో జన్మించారు. పెద్దపల్లి కళాశాలలో ఐటీఐ పూర్తి చేశారు. 1986-1994 మధ్య కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1996-2001 మధ్య ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2006లో ధర్మారం జడ్పీటీసీగా పోటీ చేసి గెలిచారు. 2009లో ధర్మపురి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2010-2012 మధ్య కరీంనగర్ జడ్పీ ఛైర్మన్‌గా పనిచేశారు. 2009లో అసెంబ్లీ ఎన్నికలు, 2010 ఉపఎన్నికలో ఓడారు. 2013-14 మధ్య ఏపీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. 2018 నుంచి జగిత్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు.

**వాకిటి శ్రీహరి రాజకీయ నేపథ్యమిది**

ఎమ్మెల్యే అయిన తొలిసారే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కింది. ఆయన 1972లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలిచారు. భారాస అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై 17,522 ఓట్ల తేడాతో గెలిచారు. 2014-2018 మధ్య మక్తల్ జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. 2001-2006 మధ్య మక్తల్ సర్పంచిగా ఉన్నారు. నారాయణపేట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శిగా పని చేశారు.

## అక్కినేని అఖిల్ రిసెప్షన్ కు హాజరైన సీఎం రేవంత్



అక్కినేని అఖిల్, జైనాబ్ వివాహ రిసెప్షన్ వేడుక అట్టహాసంగా జరిగింది. అఖిల్ వివాహం కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధు మిత్రుల సమక్షంలో సింపుల్?గా జరగడంతో.. రిసెప్షన్ వేడుకను భారీగా ప్లాన్ చేశారు. ఆదివారం (జూన్ 8) కృష్ణానగర్?లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో రిసెప్షన్ వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ క్రమంలోనే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా అఖిల్ రిసెప్షన్?కు అటెండ్ అయ్యారు.ఈ సందర్భంగా నూతన వధువరులను సీఎం రేవంత్ ఆశీర్వదించారు. రిసెప్షన్ వేడుకకు హాజరైన రేవంత్ రెడ్డికి అక్కినేని నాగార్జున ఎదురెళ్లి స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు రోహిన్ రెడ్డి, ఫహీం ఖురేషి తదితరులు ఉన్నారు. అఖిల్ వివాహానికి రావాలని నాగార్జున స్వయంగా వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఇక.. టాలీవుడ్ యంగ్ హీరో అఖిల్ అక్కినేని తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పి.. వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. శుక్రవారం (జూన్ 6) తెల్లవారుజామున తన ప్రియురాలు జైనబ్ రవ్‌డ్జీతో అఖిల్ ఏడడుగులు వేశాడు. హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగిన వీరి వివాహ వేడుకకు చిరంజీవి దంపతులు, రామ్ చరణ్ దంపతులు, శర్వానంద్, రాజమౌళి కొడుకు కార్తికేయ, డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హీరో సుమంత్ సహా పలువురు సినీ సెలబ్రిటీస్ హాజరై సందడి చేశారు. జూన్ 8న జరిగిన రిసెప్షన్ వేడుకకు కూడా పెద్ద ఎత్తున ప్రముఖులు హాజరయ్యారు. తమిళ నటుడు సూర్య, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కన్నడ హీరో యశ్, రాంచరణ్, మహేష్ బాబు, తదితరులు హాజరై సందడి చేశారు.

## ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవ శోభాయాత్ర



- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం(ఆర్ ఎస్ ఎస్) పిలుపుమేరకు శోభాయాత్ర

**కరపత్రం ప్రతినిధి కూకట్ పల్లి:**

352 వ హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో శోభాయాత్ర ఘనంగా జరిగింది. భారతదేశంలో హిందువులందరూ అరబ్, మొగల్ మతోన్మాద ఇస్లాం పాలకుల దారుణాలకు దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు ఒక ఆశాకిరణంలా జన్మించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ మహా సామ్రాజ్య పట్టాభిషిక్తుడైన జ్యేష్ట శుద్ధ త్రయోదశి రోజును మన దేశమంతా హిందూ సామ్రాజ్య దినోత్సవంగా వైభవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటాం. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం(ఆర్ ఎస్ ఎస్) పిలుపుమేరకు వివిధ హిందూ సంఘాలు నిర్వహించిన శోభాయాత్రలో అశేషంగా హిందువులు పాల్గొన్నారు. ప్రగతి నగర్ కోతి బొమ్మల సెంటర్ నుంచి వివిధ రహదారుల గుండా జరిగిన ఈ శోభాయాత్రలో వివిధసంస్థలు, పార్టీలకు చెందిన డాక్టర్ ఎమ్ ఆర్ ఎస్ రాజు, మధు జీ, కంతేటి సుబ్బారావు, సత్య కాటేపల్లి, రచ్చ చక్రధర్, లక్ష్మీ రామారావు, బిక్షపతి యాదవ్, శేషారావు, నరేంద్ర చౌదరి, శ్రీనివాస్ గుప్తా, దాసి నాగరాజు, సుమన్ రావు, కిశోర్, వెంకటేశ్, కౌశిక్ నాయుడు, లింగారెడ్డి, వినీత్, అశోక్, భారతి, శిల్ప, కల్యాణి, సూర్య నారాయణ, డాక్టర్ వెంకన్న, జనార్దన్ రెడ్డి, మధుసూదన్, రాజశేఖర్ రెడ్డి, బాలాజీ నాయక్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డ్ లను పంపిణీ వేసిన : ప్రేమ కుమార్

**కరపత్రం ప్రతినిధి కూకట్ పల్లి:**

కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ నందు కూకట్ పల్లి నియోజకవర్గం లో పార్టీ క్రియాశీలక సభ్యత్వము నమోదు చేయించిన వాలంటరీలకు జన సైనికులకు , వీర మహిళలకు సభ్యత్వ ఐడి కార్డులను కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు ఐదు లక్షల చొప్పున అందించి వారి కుటుంబాలకు భరోసానిచ్చిన అధినేత పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలుపుతూ ఇటువంటి లి5 లక్షలు ఇచ్చే ఆలోచన ఏ రాజకీయ పార్టీలో లేదని కేవలం జనసేన పార్టీలోనే ఉందని అన్నారు . కూకట్ పల్లి నియోజకవర్గం లో 3000 పైచిలుకు క్రియాశీలక సభ్యత్వాలను నమోదు చేయించిన వాలంటీరులను అభినందిస్తూ రాబోయే రోజులలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను మరియు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి డివిజన్ కి 3000 పైచిలుకు క్రియాశీలక సభ్యత్వాలు చేయించి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యత్వము నమోదు చేయించిన వాలంటరీలు కొల్లా శంకర్ , సలాది శంకర్, దొరబాబు (వెంకట్), పోలే బోయిన శ్రీనివాస్, మత్తి శ్రీనివాస్, ప్రభు చైతన్య, పులగం సుబ్బు , భూ శంకర్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, పాదం సూర్యా, పుష్పలత జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## 'నేను కమిషన్ దగ్గరకు దోషిగా వెళ్లలేదు.. సాక్షిగా వెళ్లాను'

మొదటిపేజీ తరువాయి

కమిషన్ కూడా సాక్షిగా రమ్మని పిలిచింది తప్ప దోషిగా పిలవలేదు. నేను తప్పకుండా వస్తాను. మా పార్టీ ,కమిషన్ మీద నమ్మకం ఉన్న పార్టీ అని చెప్పి వెళ్లాను. తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అనే కోరుకునే పార్టీ మాది. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎక్కడ వెతికినా ఒక్క స్కాం కూడా కనపడదు. కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ. సొంత మంత్రులే జైలుకు పోయారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక తప్పులు.. ఎన్నో డీవియేషన్ జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది. నీకు నీతి నిజాయితీ ఉంటే కమిషన్ రిపోర్ట్ ను బయట పెట్టండి, మీకు చేతకాకపోతే సిబిఐ కి అప్పగించండి దోషులకు శిక్ష పడేలా చేస్తాము. ఇప్పుడున్న కమిషన్‌ను ఆరుసార్లు పొడిగించారు... దోషులను బయట పెట్టకపోతే నీకు శిక్ష తప్పదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు మన మీద మాటల దాడి చేస్తారు. ఈ ఆరోపణలను, దాడులను తిప్పి కొట్టే సత్తా బీజేపీ కార్యకర్తలకు ఉండాలి' అని ఈటల పేర్కొన్నారు.

## ఇదో దిక్కుమాలిన ఛాలెంజ్.. బైకర్‌పై సజ్జనార్ సీరియస్

మొదటిపేజీ తరువాయి

ఇలాంటి ప్రమాదకర వీడియోలతో ఏం సందేశం ఇస్తున్నారు మీరు. సమాజానికి ఏం నేర్పిస్తున్నారు. ఆలోచించండి' అంటూ వ్యాఖ్యలు చేశారు. 'ఓపెన్ ఛాలెంజ్' అంట!? ఫేమస్ అయ్యేందుకు ఇవేం పిచ్చి పనులు.సోషల్ మీడియా వైరల్ వెర్రి పట్టి ఎలాంటి కంటెంట్ చేస్తున్నారో ఆలోచించకుండా దిక్కుమాలిన వీడియోలు చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదకర వీడియోలతో ఏం సందేశం ఇస్తున్నారు మీరు. సమాజానికి ఏం నేర్పిస్తున్నారు.

## రామోజీరావు క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ స్ఫూర్తిదాయకం: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

"చంద్రయాన్‌ను విజయవంతంగా ప్రయోగించిన రోజు రామోజీ ఫిల్మ్ సిటీలో రామోజీరావుతో దాదాపు 3 గంటలపాటు గడిపిన క్షణాలు ఇంకా నా కళ్ల ముందే మెదులుతున్నాయి. ఆయనను కలిసిన ప్రతిసారి జరిగే చర్చలు ఎంతగా ఆసక్తిగా ఉండేవి. ఆయనలోని నిజాయితీ, క్రమశిక్షణ, దూరదృష్టి, అనుకున్నది సాధించే వరకు పట్టుదలతో వ్యవహరించే తీరు నాకెప్పటికీ స్ఫూర్తిదాయకం. రామోజీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పిస్తున్నా. రామోజీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాల సాధనలో 'ఈనాడు' గ్రూప్ సంస్థలు మరింత ముందుండాలని కోరుకుంటున్నా. రామోజీ మన మధ్య లేకపోయినా ఆయన స్మృతులు, ఆశయాలు సజీవంగా ఉన్నాయి" అని బండి సంజయ్ అన్నారు.

## నాంపల్లిలో చేప ప్రసాదం పంపిణీ.. పోటెత్తిన జనం

మొదటిపేజీ తరువాయి

అన్ని కౌంటర్ల వద్ద ప్రత్యేక పోలీసు భద్రత మానిటరింగ్ ఏర్పాటు చేశారు. సీసీటీవీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ మానిటర్ చేస్తున్నారు. 1000 మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేశారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తన శ్రీమతి కుటుంబం ఢిల్లీ నుండి వచ్చి ఆ కాలంలోనే చేప మందు తీసుకున్నారని.. ఇది బ్రహ్మాండమైన ఔషధం అని కితాబు నిచ్చారు నేచురల్ ఔషాధాలతో కూడిన మందు అని.. ఈ ప్రసాదాన్ని ప్రోత్సహించాలన్నారు. దాదాపు 170 ఏళ్లుగా బత్తిని కుటుంబం ఈ మందు అందిస్తుందన్నారు.

## ప్లీజ్ అర్థం చేసుకోండి.. మంత్రిపదవి దక్కని అసంతృప్తులకు కాంగ్రెస్ నేతల బుజ్జగింపులు

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కుతుందని ఆశించి నిరాశకు లోనైన ఎమ్మెల్యేలను బుజ్జగించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం చేపట్టింది. మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఇవాళ ముగ్గురికి కేబినెట్‌లో చోటు దక్కింది. ఈ మధ్యాహ్నం రాజ్‌భవన్‌లో ముగ్గురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రివర్గంలో చోటు లభించక నిరాశకు లోనైన సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలను కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం బుజ్జగించాలని నిర్ణయించింది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్.. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ నేతల బుజ్జగింపుల దృష్ట్యా మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రెస్‌మీట్ వాయిదా వేసుకున్నారు.మంత్రివర్గ విస్తరణ అంటూ జరిగితే కచ్చితంగా సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి దక్కుతుందని జోరుగా ప్రచారం సాగింది. రాత్రి పొద్దు పోయే వరకు కూడా సుదర్శన్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు నాయకుల పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ, ఆయన పేరు మిస్ అయింది. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన సుదర్శన్‌రెడ్డిని బుజ్జగించేందుకు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి మీనాక్షి నటరాజన్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు వెళ్లారు. ఏ పరిస్థితుల్లో మంత్రి వర్గంలో అవకాశం రాకుండా పోయిందో ఆయనకు మీనాక్షి నటరాజన్ వివరించినట్లు తెలుస్తోంది.

## ఈత.. కడుపుకోత..! గత 20 రోజుల్లో 17 మంది మృతి



ఈత సరదా చిన్నారుల ఉసురు తీస్తోంది. అడుతూపాడుతూ వేసవిలో సరదాగా గడిపేందుకు చిన్నారులు ఉత్సాహంగా చెరువులు, కుంటల్లో దిగి మృత్యువాత పడుతున్నారు. బంగారు భవిష్యత్ నీటిపాలు చేస్తున్న ఈ ఘటనలు వారి కుటుంబాలలో అంతులేని విషాదాన్ని నింపుతున్నాయి. గత 20రోజుల్లో జరిగిన మూడు ప్రమాదాలు కలచివేస్తున్నారు. వేర్వేరు ఘటనల్లో 17 మంది చనిపోవడంతో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.నిన్నటికి నిన్న గోదావరిలో ఈతకు వెళ్లి గల్లంతైన ఆరుగురు జల సమాధి అయ్యారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు నిర్విరామంగా శ్రమించి వారి మృతదేహాలను వెలికి తీశారు. సరదా కోసం వెళ్లి విగతజీవులుగా మారిన వారిని చూసి, మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెళ్లి ఇంట్లో ఊహించని విషాదం జరగడంతో.. రెండు గ్రామాల్లో రోదనలు మిన్నంటాయి.ఈ విషాద సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగింది. అంబటిపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో రెండు రోజుల క్రితం పెళ్లి వేడుక జరిగింది. ఆ వేడుక కోసం వచ్చిన బంధువుల పిల్లలు మేడిగడ్డ బ్యారేజ్ చూడ్డానికి వెళ్లారు. సరదాగా కాసేపు ఈత కొడదామంటూ అందులోకి దిగారు.. ఇక గోదావరి లోతు గుర్తించని చిన్నారులు అందులో మునిగిపోయారు. అలా ఒకరి వెంట మరొకరు మొత్తం ఆరుగురు గల్లంతయ్యారు. ఇక కొన్ని గంటలపాటు శ్రమించిన ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వాళ్ల మృతదేహాలను వెలికితీసింది.ఏపీలోని అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి దారుణమే చోటుచేసుకుంది. అరకులోయ ఏజెన్సీలోని చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతిచెందారు. సరదాగా స్నేహితులతో గడిపేందుకు వెళ్లి మృత్యువాత పడ్డారు. దీంతో కుటుంబ సభ్యుల రోధన వర్ణణాతీతం.మొన్నామధ్య కోనసీమ జిల్లా ముమ్మిడివరంలోనూ పెను విషాదం జరిగింది. గోదావరిలో ఈతకు వెళ్లి ఎనిమిది మంది చనిపోయింది. వాళ్లు కూడా ఓ ఫంక్షన్‌కి వెళ్లి అట్నుంచి సరదాగా ఫ్రెండ్స్‌తో ఈతకు వెళ్లారు. నీళ్లలోకి దిగి ఆడుకుండా లోతు గుర్తించలేకపోయారు. ఒకరిని, మరొకరు కాపాడే ప్రయత్నంలో ఎనిమిది మంది చనిపోయారు.ఈ వరుస ప్రమాదాలు ప్రభుత్వాలను ప్రశ్నించేలా చేస్తున్నాయి. ప్రమాదం జరిగితే హడావుడి చేసే రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం తర్వాత ఎందుకు పట్టించుకోవట్లేదన్న విమర్శలు వెల్లివెత్తున్నాయి. బోర్డులను ప్రదర్శించడం, తగిన హెచ్చరికలు జారీచేయడంలాంటి లేకపోవడం ఆగ్రహం తెప్పిస్తోంది. కనీసం వేసవిలోనైనా కొంతమేర ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే కొంతవరకు చిన్నారులను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని బాధిత తల్లిదండ్రులు వాపోతున్నారు.

## ఊహించని విధంగా జాక్ పాట్ కొట్టిన కొత్త జంట.. ఏకంగా ప్రధాని మోదీ నుంచే..!



మహబూబాబాద్ జిల్లాలో ఓ కొత్త జంటకు ఊహించని విధంగా జాక్ పాట్ తగిలింది.. ప్రధానమంత్రిని పెళ్లికి రావాలని లేఖ పంపిన ఆ జంటకు ఊహించని కానుక అందింది. ఏకంగా ప్రధాన మంత్రి సంతకంతో వారికి శుభాకాంక్షలు తెలుపుతూ లేఖ అందింది. ఆ జంట ఊహించని కానుకతో ఆనందం తో ఉప్పొంగిపోతున్నారు.ప్రధాని మోదీ నరేంద్ర మోదీకి ప్రపంచ వ్యాప్తంగా ఫ్యాన్స్ ఫాలోయింగ్ ఎక్కువగా ఉంటారు. మోదీ నిర్ణయాలు సామాన్యులకు షాకింగ్ కలిగిస్తాయి. దేశ రక్షణలోనైనా, ప్రజా వలయం లో, పరిపాలన లోనైనా ఆయన రూటే సెపరేట్. తాజాగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంకు చెందిన ఓ నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలుపుతూ, కొత్త జంటను దీవిస్తూ.. ప్రధాని సంతకంతో లేఖ వచ్చింది. దీన్ని చూసిన నూతన జంట, ఇరు కుటుంబసభ్యుల ఆనందంకు అవధులు లేవు.బయ్యారం మండల కేంద్రంకు చెందిన శివకుమార్ వివాహం మే 23వ తేదీన నిశ్చయమైంది. అయితే భారత ప్రధాని నరేంద్ర మోదీ తన పెళ్లికి రావాలని లేఖ రాశాడు. ఆ లేఖను ప్రధాని కార్యాలయానికి పోస్టు చేశాడు. దీనికి బదులుగా శనివారం(జూన్ 07) రోజు ప్రధాన మంత్రి కార్యాలయం నుండి నూతన జంటను దీవిస్తూ.. మీరు నిండా నూరేళ్లు కలిసి మెలిసి ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానని ఆశీర్వదిస్తూ ప్రధాని మోదీ పేరుతో లేఖ అందింది. ప్రధానమంత్రి రిప్లై చూసిన కొత్త జంట ఆనందంలో మునిగి తేలుతోంది.. సామాన్యుడి పట్ల మోదీ చూపిన ప్రత్యేక శ్రద్ధకు జిల్లా ప్రజలు అవాక్కవుతున్నారు.

# నక్సలైట్లు చంపినా .. పోలీసులు చంపినా

# శవాలను ఇవ్వరు చివరికి బూడిదను కూడా ఇవ్వరు

శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్

**– 1969 సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించిన నక్సలిజం అంతులేని మారణకాండను సృష్టించింది.**
**నక్సలైట్లను అణచి వేయడానికి పోలీసులు కూడా అంతులేని హింసను చేస్తూనే ఉన్నారు.**
**– పోలీసులు .. నక్సలైట్ల వాదనలో ఏది నిజం**

భూస్వాముల, పెట్టుబడిదారుల, పెత్తందారుల హింసకు ప్రతిహింస తమ సిద్ధాంతం అంటూ మావోయిస్టు నక్సలైట్లు తమ సాయుధ పోరును ప్రారంభించారు.ప్రజలపై రాజ్యం చేస్తున్న హింసను ఆపడానికి ప్రతి హింస చేయడమే పరిష్కారమనే సిద్ధాంతాన్ని మావోయిస్టులు ప్రజలపై రుద్దారు. దానికి "విదేశీయుడైన మావో"ను ఆదర్శంగా తీసుకొని వర్గ శత్రు నిర్మూలన అనే హింసాత్మక కార్యక్రమాన్ని మనదేశంలో మొదలుపెట్టారు.ఈ వర్గ శత్రు నిర్మూలన సిద్ధాంతం భూస్వాములు పెట్టబడుదారులు పెత్తందారులను చంపడం మాత్రమే కాదు, లెక్కలేనంతమంది అమాయకులను కూడా చంపింది.

**– నక్సలైట్ ఉద్యమం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు నక్సలైట్ల చేతిలో దాదాపు 20000 మంది చనిపోయి ఉంటారని ఒక అంచనా**

హింసా మార్గమే తమ సిద్ధాంతం అంటూ దశాబ్దాలుగా మారణ కాండను సృష్టించి, ఇప్పుడు శాంతి చర్చలు అంటూ స్టేట్ మెంట్లు ఇవ్వడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి.

**– వంద ఎలుకలను తిన్న పిల్లి కాశీ యాత్రకు పోయింది**

అన్నట్టు ఇప్పుడు మావోయిస్టులు శాంతి మార్గం అంటూ వల్లించడం చూసి జనాలు జుట్టు పీక్కుంటున్నారు.
సామాన్య శాంతిభద్రతలను నెలకొల్పడం పోలీసుల, రక్షణ బలగాల విధి.ఈ శాంతి భద్రతల అంశంతో పాటు నక్సలైట్ల హింసాకాండ పోలీసులకు సవాలుగా మారింది.ఈ క్రమంలోనే మావోయిస్టుల హింసా కాండను ఆపడం రక్షణ బలగాల అదనపు బాధ్యతగా మారింది. అందుకే మావోయిస్టులపై పోలీసుల దాడులు




మొదలయ్యాయి.ఈ నక్సలైట్లను అదుపు చేసే క్రమంలో జరిగే కాల్పులు, ప్రతి కాల్పులకు ఎన్కౌంటర్ అని పేరు పడింది.నక్సలైట్లను అణచివేయడానికి ప్రభుత్వాలు రక్షణ బలగాలు కలిసి దండకారణ్యం లోని మావోయిస్టులపై దాడులు ప్రారంభించారు.

**– ఈ దాడుల్లో చనిపోతున్న మావోయిస్టుల శవాలు ఇవ్వడం లేదు. చివరికి వారి శవాలను కాల్చిన బూడిద కూడా ఇవ్వడం లేదని ్న మావోయిస్టుల అభిమానులు మీడియాలో వాపోతున్న వార్తలు మనం చూస్తున్నాము.**

ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ కగార్" ఆపాలంటూ పౌర సంఘాల పేరిట మావోయిస్టుల అభిమానులు ప్రభుత్వాన్ని కోరడం కూడా జరిగింది.

**– పాకిస్తాన్ కోరితే "ఆపరేషన్ సింధూర్" ఆపివేసి శాంతి చర్చలకు సిద్ధమైన ప్రభుత్వం, నక్సలైట్లతో ఎందుకు శాంతి చర్చలకు ముందుకు రావడం లేదని ప్రశ్నించడం కూడా జరిగిపోయింది**

కానీ దండకారణ్యం నుంచి మావోయిస్టుల శిబిరాలను, మావోయిస్టు బలగాలను తుడిచి వేయాలనుకున్న ప్రభుత్వ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండబోదని రక్షణ బలగాల అధికారులు, కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా తెలియజేసింది.

**– ఆపరేషన్ కగార్ లో చనిపోతున్న నక్సలైట్ల శవాల బూడిదను కూడా ఇవ్వడం లేదని మావోయిస్టుల అభిమానులు ఆరోపిస్తున్నారు**

**– ఈ మావోయిస్టు నక్సలైట్లు కూడా తమ వర్గ శత్రువులను చంపి శవాలను, బూడిదను కూడా ఇవ్వని చరిత్ర కూడా ఇప్పుడు తాజాగా మళ్లీ**




**చర్చకు వచ్చింది**

మావోయిస్టులు బస్సులను, రైళ్లను కాల్చివేసి, కోవర్టులు అంటూ హత్యలు చేసి శవాలను కాల్చి వేసి బూడిద చేసి, ఆ బూడిద కూడా కన్నవారికి ఇవ్వని చరిత్ర ఇప్పుడు మావోయిస్టులకు గుర్తు చేయాల్సిన సమయం వచ్చింది.ఈ మావోయిస్టు నక్సలైట్ల అమానుష ప్రవర్తనకు మనం రెండు ఉదాహరణలను గుర్తు చేసుకుందాము.

**– 1992 సంవత్సరంలో నక్సలైట్లలో కలవడానికి ఖమ్మం నుంచి నిజామాబాద్ జిల్లాకు వచ్చిన అమ్మాయి సరళను చంపిన మావోయిస్టుల అరాచక చర్యను మావోయిస్టు అభిమాన పౌర సంఘాలు మరిచిపోయాయా?**

**– కోవర్టుగా ముద్ర వేసి సరళను చంపి శవాన్ని కాల్చి బూడిద చేసిన సంఘటనను మావోయిస్టులు మరచిపోయారా?**

అప్పటి నిజామాబాద్ జిల్లా సీర్నాపల్లి లో సరళను చంపిన మావోయిస్టుల ఘాతుకం గాదె ఇన్నయ్య గారి వ్యాఖ్యలతో మళ్ళీ తాజాగా మారింది. సీర్నాపల్లి పరిధిలోని రామ్ సాగర్ తండాలో సరళను కాల్చి బూడిద చేసిన సీర్నాపల్లి దళం కమాండర్ దొంత మార్కండేయ అలియాస్ శంకర్ చేసిన ఈ హత్య ను సభ్య సమాజం ఒక్కటై అప్పుడు తీవ్రంగా ఖండించింది.నక్సలైట్ల ఈ అమానుష చర్యను అప్పుడు మొత్తం మీడియా తూర్పార బట్టింది.

**– ఒక మనిషిని చంపి కాల్చి బూడిద కూడా కనిపించకుండా చేసిన మావోయిస్టులు రక్షణ బలగాలను ఇప్పుడు ప్రశ్నించడం ఆశ్చర్యం**

ఈ యదార్థ సంఘటనను ఆధారం చేసుకొని విరాటపర్వం అనే సినిమా కూడా వచ్చింది.సరళ పాత్రను నటి సాయి పల్లవి పోషించింది. సినిమాలో సరళను వెన్నెల పేరుతో చూపించారు.ఈ అమాయక యువతి సరళ ఇంటర్మీడియట్ బి పి సి చదువుతూ నక్సలైట్ల ఉద్యమానికి ఆకర్షించబడి అమాయకంగా వచ్చిన ఈమె బూడిదను కూడా నక్సలైట్లు తన కన్నవారికి కూడా దొరకకుండా చేశారు.

**– అదే సమయంలో కాజీపేట వరంగల్ లో కాకతీయ ఎక్స్ ప్రెస్ రైలు బోగిని నక్సల్స్ కార్యకర్తలు దగ్ధం చేయడం వల్ల 37 మంది అమాయక ప్రజలు కాలి బూడిదయ్యారు**

ఈ రైలు బోగీలో ఎవరిది ఏ శవమో, ఎవరిది ఏ బూడిదనో కూడా తెలియని అమానుష సంఘటనను మావోయిస్టులు మరచిపోయారా?.
సరళకు కన్నవారు లేరా? బంధువులు లేరా?
కాకతీయ ఎక్స్ ప్రెస్ రైలు లో చనిపోయిన వారికి తల్లిదండ్రులు లేరా? బంధువులు లేరా?
కేవలం మావోయిస్టులకు మాత్రమే తల్లిదండ్రులు బంధువులు ఉంటారా?
రక్షణ బలగాలను, ప్రజలను శత్రువులుగా పేర్కొంటూ చంపే అధికారము మావోయిస్టులకు ఈ రాజ్యాంగం కల్పించిందా?
మన భారతదేశంలో నక్సలిజం అనే సిద్ధాంతం తీవ్రవాదంగా మారింది. తీవ్రవాదుల అవతారంలో మావోయిస్టులు లెక్కలేనన్ని హత్యలు చేశారు.నక్సలైట్ల చేతిలో ఎందరో శవాలుగా మారారు. ఎన్నో శవాలు తమ కన్న వారికి కూడా అందలేదు.
మావోయిస్టుల వల్ల ఎన్నో కుటుంబాలు దెబ్బతిన్నాయి.ఇప్పుడు గాదె ఇన్నయ్య లాంటి మాజీ నక్సలైట్లు ప్రభుత్వం శాంతి చర్చలకు ఒప్పుకోవాలని కోరుతున్నారు.నక్సలైట్ల అర్థం లేని హింసకాండ వల్ల మావోయిస్టు నక్సలైటు సిద్ధాంతం ఆచరణ ప్రజలకు నచ్చడం లేదు.గతంలో నక్సలైట్ల ప్రతి మరణాన్ని తమ ఇంటి మనిషి మరణంగా భావించిన ప్రజలు ఇప్పుడు మావోయిస్టుల మరణాల పట్ల పెద్దగా సానుభూతి చూపించడం లేదు. కారణం వారి అంతులేని హింస.నక్సలైట్ల సిద్ధాంతంతో ప్రభావితమైన చాలామంది జీవితాలు విషాదంలోకి నెట్టబడ్డాయి. మావోయిస్టు మిలిటెంట్లుగా పనిచేసిన చాలా మంది జీవితాలు నాశనమయ్యాయి.

**– ఇప్పుడు మావోయిస్టులుగా పిలువబడుతున్న నక్సలైట్లు శాంతి చర్చలు అంటూ మాట్లాడుతుంటే మాజీ కార్యకర్తలు ఆశ్చర్యపోతున్నారు**

నక్సలైట్లు తమ పాటలతో, ఆయుధంతో అమాయకమైన యువకులను ఆకర్షించి వారిని ప్రజా పోరాటం పేరుతో హింసా మర్గం వైపు మళ్లించి, జీవితాలను నాశనం చేసి ఇప్పుడు శాంతి చర్చలు అనడం ఏమిటని మావోయిస్టుల స్టేట్మెంట్లు చూసి మాజీ మిలిటెంట్లు మండిపడుతున్నారు.

**– మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నాయకులు ఈ ఆపరేషన్ కగార్ లో చనిపోవడంతో శాంతి చర్చలు గుర్తుకు వస్తున్నాయా? ్న అంటూ సరెండర్ అయిన వారు, జీవితాలు నాశనం చేసుకున్న మాజీ మిలి టెంట్లు లోలోపల రగిలిపోతున్నారు.**

మందు పాతరలతో ఎందరినో చంపిన మావోయిస్టులు, తుపాకులతో బాంబులతో క్లేమోర్ మైన్స్ తో లెక్కలేనని హత్యలు చేసి ఇప్పుడు శాంతి చర్చలు అని అనడం ఏమిటని మావోయిస్టుల ఈ కొత్త వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు.

**– మావోయిస్టులు తమ సిద్ధాంతం తప్పని ఒప్పుకుంటున్నారా? లేక శాంతి చర్చలు అంటూ నటిస్తున్నారా?**

అని మాజీ కార్యకర్తలు,ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఏదేమైనా మావోయిస్టుల హింసకాండ సమాజంలో ఎలాంటి మార్పులు తీసుకు రాలేదని ప్రజలు అర్థం చేసుకున్నారు.

**– మావోయిస్టుల హింసా మార్గం దారి తప్పిందని లోకానికి అర్థమైంది**

మావోయిస్టులు నిజంగా శాంతిని కోరుకుంటే తమ సాయుధ పోరు మార్గాన్ని వదిలిపెట్టి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం నీడలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య బాటలో పయనించాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు.

**జై భీం .. జై సంవిధాన్**

# వేంపేట గాజెంగి బాలయ్య సంస్మరణ సభ






**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
ఆధ్యాత్మికవేత్త స్వర్గీయ శ్రీ గాజంగి బాలయ్య గారి సంస్మరణ సభ వేంపేటలో నిన్న శ్రీ రామకృష్ణ సంకీర్తన మండలి ఆధ్వర్యంలో నిర్వహించబడినది.ఉదయము భగవద్గీత సంపూర్ణ పారాయణము తదనంతరము భగవాన్ నామ కీర్తనలు తర్వాత జరిగిన సభలో శ్రీ సత్యానంద ఆశ్రమ పీఠాధిపతులు ఆచార్య శ్రీహరి తీర్థ స్వాముల వారి అధ్యక్షతన జరిగినది.ఇట్టి కార్యక్రమంలో శ్రీ బాలయ్య గారి గుణగణాల గురించి పలువురు వక్తలు ప్రసంగించినారు.శివరామకృష్ణ తపోవనం పీఠాధిపతులు శ్రీ విరజానంద తీర్థ స్వామి చింతకుంట సత్యానంద ఆశ్రమ శ్రీ విశ్వకతీర్థ స్వామి, మాతా శారదానంద, మాత పరమేశ్వరి మాత, హరిప్రియ నంద మాత, సువందిత తీర్థ మరియు శ్రీ రామకృష్ణ సంకీర్తన మండలి సభ్యులు శ్రీ గాజంగి బాలయ్య గారు సత్యవంతుడు ధర్మశీలి మంచి గుణవంతుడు అందరికీ ఆదర్శ పురుషుడు, భక్త రామదాసు లాగా వేంపేట గ్రామాన్ని పావనం చేసినారని వారి జీవనం మనందరికీ ఆదర్శమని పలువురు వక్తలు సూచించినారు.వారు చెప్పిన మాట నడవాలని పలువురు మహాత్ములు కూడా చెప్పినారు ఇట్టి కార్యక్రమం కి శ్రీ సత్యానంద ఆశ్రమ భక్తులు ఇతర గ్రామాల నుంచి అధికంగా వచ్చి వారి ఆత్మకు నివాళులర్పించారు.

## మైనంపల్లి ని కలిసిన మత్స్యశాఖ డైరెక్టర్....



**కరపత్రం ప్రతినిధి మెదక్ జిల్లా జూన్ 8**
మెదక్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మైపాల్ రెడ్డి ను కలిసి మృగశిర కార్తి శుభాకాంక్షలు తెలపడం జరిగింది మల్కాజ్గిరి మండలం గంగపుత్ర సంఘం మరియు భారత్ నగర్ గంగపుత్ర సంఘ సభ్యులు తో కలిసి హనుమంతరావు క్యాంపు కార్యాలయానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భారత్ సింగ్ నగర్ మల్కాజ్గిరి గంగపుత్ర సభ్యులు మధుర బోయిన శ్రీనివాస్ రావుల శ్రీనివాస్ గారబోయిన నర్సింగ్ రావు ఆంజనేయులు పద్మరాజు గోవింద్ కార్తీక్ శేఖర్ మరియు గంగపుత్ర సభ్యులు పాల్గొన్నారు

## నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల్ కరపత్రం ప్రతినిధి మందమర్రి జూన్ 08**
తెలంగాణా రాష్ట్ర నూతన మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణా ఉద్యమ నేత చెన్నూర్ శాసనసభ్యులు గౌరవ శ్రీ వివేక్ వేంకటస్వామి ని హైదరాబాద్ లోని తన నివాసం లో మర్యాద పూర్వకంగా కాలసి శాలువాతో సన్మానించి బొకే అందించి అభినందనలు తెలియజేస్తున్నా మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల రమేష్ .దుర్గం నరేష్ నేత నార్లపూర్ వెంకన్నా

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అత్యవసర సర్క్యులర్

**కరపత్రం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి జిల్లా బ్యూరో జూన్ 8**
08/06/2025 దమ్మపేట విలేకర్ల సమావేశం లో మాదిగల మహాత్ముడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు. ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి, ఎం ఈ ఎఫ్, ఎం ఎస్ ఎఫ్ , ఎంఎంఎస్ , విహెచ్పిఎస్ ,ఎం ఎల్ ఎఫ్ మరియు అనుబంధ సంఘాల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమావేశం 09-06-2025,న జరగవలసిన సమావేశం కొన్ని అనివార్య కారణాలవల్ల 11-06-2025 న జరుగును సమయం మద్యాహ్నం 2 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు కేంద్రం లో జరుగును..గ్రామస్తాయి నుండి ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి ఇతర అనుబంధ విభాగాల నిర్మాణాలను పటిష్టం చేయడం, రాభోవు జులై 7న 31వ ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం



లోగా అన్ని గ్రామాల్లో జెండా దిమ్మెలను ఏర్పాటు చేయడం, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నేతలు, శ్రేయోభిలాషులను ఆహ్వానించి వారిని సన్మానించి ఒక పండుగ వాతావరణం లో జరపడం వంటి ఇతర అనేక అంశాల అమలుకై ఎం ఆర్ పి ఎస్ తెలంగాణ స్టేట్ సెక్రెటరీ కొలికపోగు కాంతారావు మాదిగ పిలుపునిచ్చారు జిల్లా ఇన్చార్జిగా ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ములకలపల్లి రవి మాదిగ , జిల్లా కో- ఇన్చార్జ్ ఎంఎస్పి ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు.కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఎం ఆర్ పి ఎస్ , ఎంఎస్పి మరియు అన్ని అనుబంధ సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం...గమనిక : ఈ సమావేశానికి ప్రతి నాయకుడు నాయకురాలు తప్పనిసరిగా హాజరుకావాలి హాజరుకాని ఎడల క్రమశిక్షణ చర్యలు తీసుకోబడును.... సామాజిక ఉద్యమ నమస్కారాలతో ఎం ఆర్ పి ఎస్ తెలంగాణ స్టేట్ సెక్రెటరీ కొలికపోగు కాంతారావు మాదిగ

మీ ములకలపల్లి రవి మాదిగ 9550650109 జిల్లా ఇంచార్జ్ మచ్చ ఏడుకొండలు మాదిగ జిల్లా కో- ఇన్చార్జి

## కొండగట్టులో యువకుడు దారుణ హత్య

**కరపత్రం ప్రతినిధి మల్యాల జూన్8**
కొండగట్టు దివా ప్రాంతంలో ఓ వ్యక్తి హత్యకు గురి అయ్యాడు స్థానికులు పోలీసు వర్గాల ప్రకారం కొండగట్టుకు చెందిన ఉప్పు రమణారెడ్డి( 30) కి కొందరు వ్యక్తులతో ఈ నెల రెండున గొడవ జరిగింది ఆ యువకులు రమణారెడ్డి పై దాడి చేసి హత్య చేశారు అనంతరం మెట్ల దారి పక్కన కూర్చో పెట్టినట్లు సమాచారం అందుకున్న పోలీసులు నేడు సంఘటనా స్థలానికి చేరుకొని డెడ్ బాడీని బయటకు తీసి అక్కడే పోస్టు మార్టరం నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం

# అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ

**కరపత్రం ప్రతినిధి గాంధారి**
కామారెడ్డి జిల్లా సమావేశం నేడు 08/06/2025న గాంధారి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కామారెడ్డి కొత్త జిల్లా కమిటీని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పోతుగంటి గంగాధర్ గురుస్వామి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.లి

జిల్లా అధ్యక్షులుగా కామెల్లి కృష్ణ స్వామి గాంధారి, ఉపాధ్యక్షులుగా కొట్టే గంగాధర్ స్వామి కిష్ణపూర్, ప్రధాన కార్యదర్శిగా గుడికొండ సుభాష్ గురుస్వామి బీర్కూర్, జాయింట్ సెక్రటరీగా రవీందర్ గౌడ్ గాంధారి, కోశాధికారిగా వినోద్ కుమార్ దోమకొండ, వాలంటీర్స్ కమండెంట్ గా కె.చంద్ర శేఖర్ బీర్కూర్, జిల్లా పిఆర్వోగా డొల్లు లక్ష్మణ్ గాంధారి, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులుగా సుధాకర్ యాదవ్ గురుస్వామి బీర్కూర్, కొండల వాడి మాధప్ప గురుస్వామి బీర్కూర్, మచబోయిన ఆత్మారం గురుస్వామి కిష్టాపూర్, కె.మల్లేష్ స్వామి బిచ్కుంద, కతిగామ కృష్ణస్వామి రాజుల, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ సంస్థ కొరకు అహర్నిశలు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ధర్మప్రచార సభ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# చిన్నారిని ఆశీర్వదించిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

**కరపత్రం ప్రతినిధి జూన్ 08**
పట్టణంలోని హసన్ పర్తి ఎర్రగట్టుగుట్ట వద్ద బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, తన ఆత్మీయ మిత్రుడు దాసు సురేష్ దంపతుల ఏకైక పుత్రిక బేబీ కనిష్క మొదటి జన్మదిన వేడుకలకు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై చిన్నారిని దీవించారు.శతమానంభవతి శతాయుష్మాన్ భవః అని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమకారులు, బడుగు బలహీన వర్గాల ఉద్యమ నాయకులు దాసు సంధ్య-సురేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్ యాదవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నగేష్, ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన ఎన్‌సీసీ క్యాంప్

**-వేదిర గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమం**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని వేదిర గ్రామంలో నిర్వహించిన 9వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ క్యాంపులో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 500 మందికి పైగా ఎన్‌సీసీ క్యాడెట్లు, ఉపాధ్యాయులు మరియు ఆర్మీ అధికారులు పాల్గొన్నారు. సైబర్ భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై వారందరికీ సమగ్ర అవగాహన కల్పించబడింది.

**కార్యక్రమంలో ప్రధానంగా చర్చించిన అంశాలు:**



ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు అనధికారిత ఏపీకే ఫైళ్ల ద్వారా వచ్చే ముప్పులు కాల్ ఫార్వార్డింగ్ మోసాలు డిజిటల్ అరెస్ట్ మోసాలు మ్యూల్ అకౌంట్లు రివ్యూ రేటింగ్ స్కామ్‌లు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, ఎలాంటి మోసానికి గురైతే తక్షణమే 1930 నంబర్‌కు కాల్ చేయాలీ లేదా **cybercrime.gov.in** వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి అని అధికారులు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులలో సైబర్ భద్రతపై విశేష ప్రబోధం కలిగించిందని, హాజరైనవారి నుండి మంచి స్పందన లభించిందని సైబర్ పోలీసులు తెలిపారు.సైబర్ అవగాహన కార్యక్రమాల కోసం మీ సహకారం అవసరం:
మీ ప్రాంతంలోని పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను (సంప్రదింపు: 8712665866) సంప్రదించగలరు.




# నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే ..జారే

**కరపత్రం ప్రతినిధి దమ్మపేట, జూన్ 8:**
దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సొంత ఇంటి నిర్మాణం.కలగానే.మిగిలిపోతుందని అనుకున్నామని కానీ ఇందిరమ్మ ప్రభుత్వం వల్ల ఆ కల నిజమైందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే.తో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు, కర్లపూడి బాలు, దొడ్డ భాస్కరరావు, భూబత్తుల శివ నాగరాజు, చిత్తడు శ్రీనివాసరావు, దొడ్డ నరేష్, కందుకూరి సత్యం, ముల్లగలపాటి సన్నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నూతన పద్మశాలి యువజన సంఘం ఎన్నిక



**కరపత్రం ప్రతినిధి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జూన్:08**
ఆదివారం రోజున వాంకిడి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం భవనంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి కుల పెద్దల సమక్షంలో నూతనంగా పద్మశాలి యువజన సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఇందులో భాగంగా ఈ ఎన్నికల్లో ఎవరి ప్రోత్బలం లేకుండా ప్రతి ఒక్కరి అంగీకారంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం వాంకిడి మండల అధ్యక్షులుగా ఎంగలి రాకేష్ కుమార్ ఉపాధ్యక్షులుగా జంజరాల సంతోష్, చిప్పసాయి ప్రధాన కార్యదర్శిగా ఎంగలి సాయి విగ్నేష్ కార్యదర్శిగా వేముల రాకేష్ కోశాధికారి సామల అఖిల్ ప్రచార కార్యదర్శి బంక సాయి చరణ్ కార్యవర్గ సభ్యులు తేలివార్ రామకృష్ణ పోతన వారు రాకేష్ రామల చంద్రయ్య లు నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో వాంకిడి పద్మశాలి సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి సతీష్ ఉపాధ్యక్షులు మచ్చ బండు కార్యదర్శి నాగుల మొండయ్య కోశాధికారి వడ్డేపల్లి వెంకటేశం నాగుల రవి మరియు కుల పెద్దలు కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మైలారం గ్రామంలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం.

**-ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది.**




**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నమోదు సంఖ్య పెంచేందుకు జూన్ 6వ తేదీ నుండి ఎంతో ప్రతిష్టాత్మకంగా "బడిబాట" కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే. దీనిలో భాగంగా 3వ రోజు ఆదివారం రోజున గన్నేరువరం మండలం లోని మైలారం గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన జరుగుతుంది. కావున తమ పిల్లలను మైలారం పాఠశాలకు పంపించాలని కోరారు. సమర్థవంతమైన స్టాఫ్ (ఉపాధ్యాయులు) సేవలు అందిస్తున్నారు. ఈ బడి బాట కార్యక్రమం లో ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయురాలు ప్రనీత, ఉపాధ్యాయ సిబ్బంది రాం. రాజయ్య, శ్రీవాణి, రజిత, స్వప్న, సునీత తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి అడ్లూరిని కలిసిన ప్రణవ్..



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జూన్ 08**
ఆదివారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ధర్మపురి శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి సమన్యాయం పాటిస్తూ మంత్రివర్గ విస్తరణ చేసిందని,రాష్ట్రంలోనైనా దేశంలోనైనా కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తుందని మరొకసారి రుజువైందని వారు అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ముందడుగు

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**కరపత్రం ప్రతినిధి పరకాల**
ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమాల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి గ్రామం, దామెర మండలంలోని దమ్మనపేట గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని, కొబ్బరికాయ కొట్టి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందని తెలిపారు. లబ్ధిదారులకు విడతల వారీగా రూ.5 లక్షల సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంతేకాకుండా, ఇంటి నిర్మాణంలో ఎటువంటి అవాంతరాలు కలగకుండా ఉచిత ఇసుకను కూడా అందజేస్తామని పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచిస్తూ, ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం పనులు కొనసాగించాలన్నారు. ఎన్నికల హామీ మేరకు తాము ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నిజం చేయాలని కట్టుబడినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఆహ్వానము



**-హుజురాబాద్‌లో ఘనంగా జాతర ఉత్సవాలు..**

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్, జూన్ 8**
హుజురాబాద్ పట్టణంలోని రంగనాయకులగుట్ట వద్ద ప్రతీ ఏటా జరుపుకొనే శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఈ సంవత్సరమూ అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని గౌడసంఘం అధ్యక్షుడు బొనగాని కుమార్ గౌడ్ తెలిపారు.కార్యక్రమ వివరాలు జూన్ 8 (ఆదివారం), ఉదయం పోచమ్మ బోనాలు,జూన్ 10 (మంగళవారం),సాయంత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు,జూన్ 11 (బుధవారం)మొక్కులు చెల్లింపు...ఈ పవిత్ర కార్యక్రమాల్లో హుజురాబాద్ పట్టణ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించి దీవెనలు పొందాలని గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# చినుకమ్మా వాన చినుకమ్మ ని జాడా ఎదమ్మా?



ఈ వర్షాకాలం రూతుపవానలు ముందే వస్తాయి అని వాతావరణ శాఖ అన్నట్టుగానే 10రోజుల ముందే వచ్చాయి భారీ వర్షాలు నాలుగు రోజుల పొడవున కురిసాయి దీంతో రైతులు ఆనందంతో దుక్కిలి దున్నీ సాగుగు సిద్ధం ఆయ్యారు ముందుగానే కానీ తీరా మొదట కురిసిన వర్షాలే తప్ప మళ్ళీ వాన జాడ లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. రూతుపావనాలు ముందుగా వచ్చిన అన్న ఆనందంలో ముందుగా వ్యవసాయ పనులు మొదలు పెట్టిన రైతులు ఇప్పుడు నిరాశ తో వానలా కోసం ఎదురు చూస్తున్నారు రైతన్నలు. వచ్చే వారంలో వర్షాలు ఉన్నాయి అంటున్నా వాతావరణ శాఖ వార్తల పై రైతులు ఆశలు పెట్టుకున్నారు ఈ సీజన్ లో వర్షాలు సమృద్ధిగా కురియాలని రైతులు పూజలు చేస్తున్నారు.

# దశదిన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ పైడి

**కరపత్రం ప్రతినిధి దమ్మపేట, రాజేశ్వరి, జూన్ 8:**
ఇల్లందు ట్రాన్స్ కో.ఎడి అమ్మమ్మ అంగోత్ మంగమ్మ దశదిన కార్యక్రమం లో పాల్గొని చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ,పైడి వెంకటేశ్వరావు,వారి వెంట దొడ్డాకుల రాజేశ్వరవు స్థానికులు, నాయకులు, పాల్గొన్నారు.

